అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

వరంగల్

గురువారం
15.02.2024



# ప్లాస్టిక్ ఫ్రీ జాతరకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

### పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**అక్షర దర్బార్, మేడారం :** మేడారం మహా జాతరను ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా తీర్చిదిద్దాలని పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. గురువారం మేడారంలోని హరిత హోటల్ సమావేశం మందిరంలో ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో గురువారం పారిశుధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క, పంచాయతీ రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ హాజరై మాట్లాడుతూ ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, ఎస్పీ శబరిష్ , డీపీవోలు, డిఎల్ పీవో, వివిధ జిల్లాల జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షల మేరకే బడ్జెట్

### బడ్జెట్ సమావేశాల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**అక్షర దర్బార్, హనుమకొండ :** ఇందిరమ్మ రాజ్య స్థాపన, ప్రజల ఆకాంక్షల మేరకే ఈ బడ్జెట్ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. శాసనసభకు మొదటి సారిగా ఎన్నో ఆశలతో వచ్చిన మాకు ఎంతో హుందాగా ఉంటదని అనుకున్నాం కానీ, రెండు, మూడు సార్లు గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రెండు నెలలకే సహనం కోల్పోయి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. వరదలు వచ్చి హన్మకొండ నగరం మునిగిపోయినప్పుడు బీఆర్ఎస్ మంత్రులు ఎక్కడకు పోయారు? ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పదేళ్లుగా వరంగల్ నగరం అభివృద్ధిపై మాట్లాడని మీకు ఈ రోజు వరంగల్ గుర్తుకు వచ్చిందా? అని ఘాటుగా స్పందించారు.

## ట్రాఫిక్ ఏసీపీగా సత్యనారాయణ



**అక్షర దర్బార్, హనుమకొండ :** వరంగల్ ట్రాఫిక్ ఏసీపీగా సత్యనారాయణను నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలుబడ్డాయి.

## ఘనంగా అభినవ్ భాస్కర్ జన్మదిన వేడుకలు

**అక్షర దర్బార్, హనుమకొండ :** కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ జన్మదిన వేడుకలు గురువారం హన్మకొండలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభినవ్ భాస్కర్ అభిమానులు నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ ధర్మపురి అరవింద్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, నాయకులు గుండెటి విజయ రామరావు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, పెసరు విజయ్ చందర్ రెడ్డి హాజరయ్యారు.

## సింగరేణి క్వార్టర్ల కేటాయింపు



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

**అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపునకు సింగరేణి యాజమాన్యం గురువారం స్థానిక ఎంవీటీసీ కార్యాలయంలో కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించింది. ఏరియాలో ఖాళీగా ఉన్న 333 క్వార్టర్లకు 467 మంది సింగరేణి కార్మికులు దరఖాస్తు చేసుకోగా, సీనియార్టీ ప్రాతిపదికన అర్హత ఉన్న కార్మికులకు క్వార్టర్లను కేటాయించారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు పర్సనల్ ,సివిల్, ఈ అండ్ ఎం, (ఏరియా వర్క్ షాప్) డీజీఎంలు అజ్మీర తుకారాం, రవికుమార్, సారయ్య, ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, డివైపీఎం క్రాంతి, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు

## బాధితులకు న్యాయం చేయాలి

### సీపీ అంబర్ కిషోర్ ఝా



సీపీకి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న అధికారులు

**అక్షర దర్బార్, హనుమకొండ:** వరంగల్పోలీస్కమిషనరేట్పరిధిలోని వివిధ డివిజన్లలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీపీలు గురువారం వరంగల్పోలీస్కమిషనర్అంబర్కిషోర్ఝా ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్ఛాలను అందజేశారు. కార్యక్రమంలో కాజీపేట, నర్సంపేట, జనగామ, వర్ధన్నపేట, మామూనూర్ఏసీపీలు తిరుమల్, కిరణ్కుమార్, దామోదర్రెడ్డి, నర్సయ్య, సతీష్బాబు ఉన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేస్తూ బాధితులకు సేవలందించాలని, నిరంతరం అధికారులు, సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

## ఉరేసుకుని బాలుడి ఆత్మహత్య

**అక్షర దర్బార్, వరంగల్:** వరంగల్ నగరంలోని కాశీబుగ్గలో విషాదం చోటు చేసుకుంది. స్థానిక రాములవారి వీధిలో నివాసముంటున్న మడిపల్లి లక్ష్మి, నాగరాజు దంపతుల కుమారుడు సాత్విక్(13) ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇంతేజార్ గంజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, బాలుడి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మాజీ ఎమ్మెల్యే చల్లాకు ఆహ్వానం..

**అక్షర దర్బార్, పరకాల :** పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని గురువారం గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నడికూడ మండలం వరికోల్ గ్రామంలో ఈ నెల 16 నుంచి 21 వరకు నిర్వహించనున్న కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి, వనం ఎల్లమ్మ జమదగ్ని మహాముని కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు..



చల్లా ధర్మారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు



బస్టాండు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

## జాతర తాత్కాలిక బస్టాండు పనుల పరిశీలన

**అక్షర దర్బార్, వరంగల్ :** ఈనెల 18 నుంచి ప్రారంభంకానున్న మేడారం జాతరను పురస్కరించుకొని వరంగల్ నగరంలో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక బస్ స్టేషన్ ను వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ రాధికా గుప్తా, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జే శ్రీలత, ఇతర అధికారులు గురువారం పరిశీలించారు. తాత్కాలిక బస్ స్టేషన్ లో క్యూలైన్లు, చలువ పందిళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భాను కిరణ్, హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరం సింగ్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఏసీపీలు బోనాల కిషన్, కొత్త దేవేందర్ రెడ్డి, వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ భోజరాజ్, ఇన్ స్పెక్టర్లు గోపి, పవన్ కుమార్, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్, ఆర్టీసీ ట్రాఫిక్ సూపర్ వైజర్ నజియా సుల్తానా, ఉద్యోగులు కేఎస్ రావు , ఎండీ గౌస్ మోహినుద్దీన్, పబ్బాల వెంకటేశ్వర్లు, డీఆర్ రెడ్డి, ఎస్ కే వై పాషా తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్‌గా రాజేశ్వర్

**అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ గా టి.రాజేశ్వర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజేశ్వర్ మాట్లాడుతూ మున్సిపల్ పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించొద్దని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వచ్చే మార్చి 31 లోగా ప్రత్యేక బృందాలతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వంద శాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు కమిషనర్ ను అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇక్కడ ఇంచార్జి కమిషనర్ గా పనిచేసిన భూపాలపల్లి ఎంపీడీవో అనిల్ కుమార్ హనుమకొండకు బదిలీ అయ్యారు

## సేవాలాల్ గొప్ప సమాజ సేవకుడు..

### మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**అక్షర దర్బార్, మహబూబాబాద్:** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సమాజ సేవకుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించి, మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ అంటే ధర్మానికి ప్రతిరూపమని, గిరిజనులకు దశా దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎర్రయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.